సాక్షి
పశ్చిమగోదావరి

ఆదివారం : 5 : మే : 2024



శ్రీనివాసా.. గోవిందా

ద్వారకాతిరుమల: ద్వారకాతిరుమల చిన వెంకన్న క్షేత్రం భక్తజన సంద్రమైంది. వేలాదిగా భక్తులు తరలివచ్చారు. దీంతో ఆలయంలోని అన్ని విభాగాలూ కిటకిటలాడాయి.



గోసంరక్షణ పథకానికి విరాళం

ద్వారకాతిరుమల: శ్రీవారి గోసంరక్షణ పథకానికి ఏలూరుకు చెందిన మాగంటి రాజా రామ్మోహన్‌రావు, లక్ష్మీ దంపతులు రూ. 1,01,116 లను విరాళంగా అందజేశారు.



శ్రీవారి సేవలో అబ్జర్వర్లు

ద్వారకాతిరుమల: చినవెంకన్న ఆలయాన్ని పార్లమెంట్ ఎన్నికల జనరల్ అబ్జర్వర్ బాల సుబ్రహ్మణ్యం, అసెంబ్లీ ఎన్నికల జనరల్ అబ్జర్వర్ కమల్‌కాంత్ సరోచ్ సందర్శించారు.

మత్స్యకారులకు బాసట

చేపల వేటే వారి జీవనాధారం.. వేటకు వెళితేనే పూట గడిచేది.. సముద్రపు ఆటుపోట్ల మాదిరి జీవితం తీర ప్రాంతంలోని గంగపుత్రులది. సంక్షేమ పథకాలు అందక, రాయితీలు దరిచేరక నానా ఇబ్బందులు పడేవారు.. ఇదంతా గతం.. రాష్ట్రంలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత వేట సాగించే మత్స్యకారుల సంక్షేమంపై సీఎం జగన్ ప్రత్యేక దృష్టి సారించారు. ఏటా వేట నిషేధ సాయంతో పాటు లబ్ధిదారుల సంఖ్యను భారీగా పెంచారు. రాయితీలు అందిస్తున్నారు. దీంతో మత్స్యకారులకు బతుకుపై భరోసా పెరిగింది. వేట లాభాల్లోకి వచ్చింది.

మత్స్యకార భరోసా

- గంగపుత్రులకు అండగా ప్రభుత్వం
- ఐదేళ్లుగా సాఫీగా వేట
- వేట నిషేధ సమయంలో సాయం
- డీజిల్ సబ్సిడీతోనూ లబ్ధి
- ఆక్వా వర్సిటీ, ఫిషింగ్ హార్బర్ నిర్మాణాలు



నరసాపురం సముద్ర తీర ప్రాంతంలో వేట సాగిస్తున్న మత్స్యకారులు (ఫైల్)

నరసాపురం: ప్రజాసంకల్ప పాదయాత్రలో ఇచ్చిన హామీ మేరకు 2019లో అధికారంలోకి వచ్చిన వెంటనే సీఎం జగన్ మత్స్యకార భరోసా పథకాన్ని ప్రవేశపెట్టారు. దీని ద్వారా ఏటా వేట నిషేధ సమయంలో మత్స్యకార కుటుంబాలకు రూ.10 వేల చొప్పున సాయాన్ని అందిస్తున్నారు. అలాగే జిల్లాలో కేవలం 173 మంది ఉన్న లబ్ధిదారుల సంఖ్యను 1,072కు పెంచారు. గత టీడీపీ హయాంలో వేట నిషేధ కాలం ముగిసిన ఐదారు నెలల తర్వాత నామమాత్రంగా సాయం అందించేవారు. జగన్ ప్రభుత్వంలో పక్కాగా వేట నిషేధ కాలంలోనే మత్స్యకారుల ఖాతాలకు సాయం జమచేస్తున్నారు.

గతంలో ముప్పుతిప్పలు

వేట నిషేధ సాయం విషయంలో గత టీడీపీ ప్రభుత్వం ముప్పుతిప్పలు పెట్టింది. రిలీఫ్ కం సేవింగ్స్ స్కీం పేరుతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిపి రూ.1,800ను అందించేవారు. లబ్ధిదారులు కూడా 100లోపు మాత్రమే ఉండేవారు. 2014లో అధికారంలోకి వచ్చిన టీడీపీ ఆ ఏడాది ఈ పథకాన్ని ఎగ్గొట్టింది. 2015, 2016లో కుటుంబానికి రూ.2 వేల చొప్పున 98 మందికి మాత్రమే సాయం అందించింది. 2017, 2018లో ఈసాయాన్ని రూ.4 వేలకు పెంచి కొద్దిమందికే అందించింది.

బాబు ఇచ్చింది రూ.13.04 లక్షలు.. జగన్ ఇచ్చింది రూ.6.40 కోట్లు

వేట నిషేధ సాయం కింద చంద్రబాబు హయాంలో ఐదేళ్లపాటు 375 మందికి రూ.13.04 లక్షలు మాత్రమే అందించారు. సీఎం జగన్ హయాంలో 6,399 మందికి సుమారు రూ.6.40 కోట్లు అందించారు. టీడీపీ హయాంలో వేట బోట్లకు డీజిల్ సబ్సిడీ లీటరుకు రూ.6 ఉండేది. జగన్ సర్కారులో ఈ సబ్సిడీని రూ.9కు పెంచారు. ఒక్కో బోటుకు నెలకు 300 లీటర్ల డీజిల్‌పై సబ్సిడీ అందిస్తున్నారు. దీంతో ఖర్చుల భారం తగ్గి వేట లాభాల బాట పట్టింది. గతేడాది జూన్‌లో వేట ప్రారంభమైన నాటి నుంచి ఇప్పటివరకు సుమారు రూ.300 కోట్ల మత్స్య ఎగుమతులు జరిగినట్టు అంచనా. దీని ద్వారా ఎగుమతులు భారీగా పెరిగినట్టు తెలుస్తోంది.

యూనివర్సిటీ.. హార్బర్

నరసాపురం తీరంలో దశాబ్దాల కలగా ఉన్న ఫిషింగ్ హార్బర్ నిర్మాణానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. రూ.420 కోట్లతో బియ్యపుతిప్ప గ్రామంలో హార్బర్ నిర్మాణానికి టెండర్ల ప్రక్రియ పూర్తయ్యింది. అలాగే నరసాపురం ప్రాంతంలో రూ.430 కోట్లతో ఫిషరీస్ యూనివర్సిటీ పనులు, ఈ విద్యా సంవత్సరం నుంచి ఫిషరీస్ కోర్సులు కూడా ప్రారంభమయ్యాయి. ఇలా మత్స్య ఎగుమతులు, శాస్త్రీయ ఆక్వా సాగు పద్ధతులు పెరగడానికి అవకాశం ఏర్పడనుంది.

వేట నిషేధ సాయం

వైఎస్సార్‌సీపీ హయాంలో..

సంవత్సరం	లబ్ధిదారులు	సాయం (రూ.లలో)
2019	1,072	1,07,20,000
2020	1,092	1,09,20,000
2021	1,200	1,20,00,000
2022	1,400	1,40,00,000
2023	1,635	1,63,50,000
మొత్తం	6,399	6,39,90,000

గత టీడీపీ హయాంలో..

సంవత్సరం	లబ్ధిదారులు	సాయం (రూ.లలో)
2014	–	–
2015	52	1,04,000
2016	46	92,000
2017	104	4,16,000
2018	173	6,92,000
మొత్తం	375	13,04,000

ఐదేళ్లలో రూ.50 వేలు



వేట తప్ప నాకు మరేమీ తెలియదు. వేసవిలో రెండు నెలలపాటు వేట ఉండకపోవడంతో చాలా ఇబ్బందిగా ఉండేది. గత చంద్రబాబు హయాంలో వేట సాయం కోసం ఎదురు చూసేవాళ్లం. సీఎం జగన్ వచ్చాక ఏడాదికి రూ.10 వేల చొప్పున ఐదేళ్లలో రూ.50 వేల సాయం అందించారు. అలాగే అన్ని పథకాలూ వస్తున్నాయి. ఎన్నడూ లేనంతగా వేట సాఫీగా సాగుతోంది. చాలా ఆనందంగా ఉంది.

– తిరుమాని అర్జునరావు, వేట కార్మికుడు, పేరుపాలెం

ఏ ఇబ్బందీ లేదు



జగన్ పాలనలో ఏ ఇబ్బందీ లేదు. ప్రస్తుతం వేట నిషేధం ఉండటంతో ఖాళీగా ఉంటున్నాం. ఐదేళ్లుగా ప్రతి మే నెలలో మత్స్యకార భరోసా కింద రూ.10 వేల చొప్పున ఇచ్చారు. ఈ ఏడాది ఎన్నికలు కావడంతో ఇవ్వలేదంట.. లేదంటే ఈపాటికే జగన్ డబ్బులు ఇచ్చేసేవారు. పెద్ద బోట్లే కాదు, చిన్న నావలపై వేట సాగించే వారికీ జగన్ సాయం చేశారు. చంద్రబాబు మా బాగోగులు పట్టించుకోలేదు.

– సంగాని మార్రాజు, వేట కార్మికుడు, వేములదీవి

కూటమి అభ్యర్థులది తలో దారి !

- ఎవరి పార్టీ కండువా వారిదే..
- కూటమి కండువాలు వేసుకోవడానికి నిరాకరణ
- విడివిడిగానే మైక్ ప్రచారాలు



ఎవరి పార్టీ కండువాలతో వారే సమావేశంలో పాల్గొన్న కూటమి నాయకులు

భీమవరం: టీడీపీ, బీజేపీ, జనసేన పార్టీలు కూటమిగా ఏర్పడినా నరసాపురం పార్లమెంట్ నియోజకవర్గంలో ఆయా పార్టీల నాయకులు మనస్ఫూర్తిగా కలిసి పనిచేయడం లేదు. ఆయా పార్టీల అభ్యర్థులతో పాటు శ్రేణులు కూడా ఇతర పార్టీల కండువాలు వేసుకునేందుకు ఇష్టపడటం లేదు. శనివారం భీమవరంలో జరిగిన బీసీ కులాల ఆత్మీయ సమావేశంలో ఇది తేటతెల్లమైంది. బీజేపీ ఎంపీ అభ్యర్థి భూపతిరాజు శ్రీనివాసవర్మ, బీజేపీ రాజ్యసభ సభ్యుడు లక్ష్మణ్, ఆచంట టీడీపీ అభ్యర్థి పితాని సత్యనారాయణ, జనసేన నేత చెనమల్ల చంద్రశేఖర్ వంటి నాయకులు హాజరైనా ఎవరి పార్టీల కండువాలను వారే వేసుకుని కనిపించారు. దీంతో ఓట్లు కోసమే కూటమి తప్ప వీరి మనస్సులు మాత్రం వేరనే విషయం స్పష్టమైంది. అలాగే బీజేపీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన బీసీ కులాల సమావేశానికి భీమవరం జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) హాజరుకాకపోగా.. శుక్రవారం టీడీపీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన న్యాయవాదుల ఆత్మీయ సమావేశానికి బీజేపీ ఎంపీ అభ్యర్థి శ్రీనివాసవర్మ గైర్హాజరయ్యారు. మైక్ ప్రచారాల్లోనూ ఏ పార్టీకి చెందిన నాయకుడు వారి ఎన్నికల గుర్తునే ప్రచారం చేసుకోవడం కనిపిస్తోంది. అంజిబాబు వినియోగిస్తున్న ఆటోల్లో జనసేన సింబల్‌నే ప్రచారం చేస్తున్నారు. బీజేపీ ఎంపీ అభ్యర్థికి ఓటు వేయాలని ప్రచారం చేస్తే బీసీల్లో వ్యతిరేకత వచ్చి తనకు కూడా ముప్పు తప్పదనే భయంతోనే ఇలా చేస్తున్నట్టు పలువురు గుసగుసలాడుకుంటున్నారు.

న్యూస్‌రీల్

పారదర్శకంగా ఈవీఎంల ర్యాండమైజేషన్



కలెక్టరేట్‌లో రెండో విడత ప్రక్రియను పరిశీలిస్తున్న కలెక్టర్ సుమిత్‌కుమార్

భీమవరం(ప్రకాశం చౌక్): భీమవరం కలెక్టరేట్‌లో శనివారం నరసాపురం పార్లమెంటరీ నియోజకవర్గానికి సంబంధించి ఈవీఎంల రెండో విడత ర్యాండమైజేషన్ ప్రక్రియను నిర్వహించారు. అభ్యర్థులు, రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో సాధారణ అబ్జర్వర్లు ఎం.దీప, ఎల్.నిర్మల్ రాజ్ పరిశీలనలో కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి సుమిత్‌కుమార్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అత్యంత పారదర్శకంగా ఈవీఎంల ర్యాండమైజేషన్‌ను పూర్తిచేశామన్నారు. ఈ మేరకు వివరాలు రాజకీయ పార్టీలు ప్రతినిధులకు అందించామన్నారు. డీఆర్వో జె.ఉదయ భాస్కరరావు, ఎన్నికల సూపరింటెండెంట్ సీహెచ్ దుర్గాప్రసాద్, డీటీ ఎం.సన్యాసిరావు, రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

10న కాలువల కట్టివేత



ఆర్.సతీష్‌కుమార్

భీమవరం/ఉండి: గోదావరి డెల్టా పరిధిలోని పంట కాలువలకు ఈనెల 10వ తేదీ నుంచి నీటి సరఫరా నిలిపివేస్తున్నట్టు గోదావరి డెల్టా సిస్టమ్ చీఫ్ ఇంజనీర్ ఆర్.సతీష్‌కుమార్ తెలిపారు. ప్రస్తుతం పంట కాలువలకు నిరంతరాయంగా నీటి సరఫరా చేస్తున్నారని, తూర్పు, మధ్య, పశ్చిమ డెల్టా ప్రధాన కాలువల పరిధిలో సాగునీటి అవసరాలు తీరడంతోపాటు, తాగునీటి చెరువులను పూర్తిగా నింపుకుంటున్న నేపథ్యంలో 10వ తేదీ సాయంత్రం 6 గంటలకు నీటి సరఫరా నిలిపివేస్తామన్నారు.

ఉద్యోగులకు ప్రత్యేక సాధారణ సెలవు

ఉండి: ఎన్నికల విధుల్లో ఉన్న ఉద్యోగులు ఓటు హక్కును వినియోగించుకునేందుకు ఒక రోజు ప్రత్యేక సాధారణ సెలవును మంజూరు చేస్తున్నట్లు ఉండి నియోకవర్గ రిటర్నింగ్ అధికారి, జేసీ సీవీ ప్రవీణ్ ఆదిత్య తెలిపారు. రాష్ట్ర ప్రధాన ఎన్నికల కమిషనర్, ప్రభుత్వ ఈఓ పిన్సిపల్ సెక్రటరీ ముఖేష్‌కుమార్ మీనా శనివారం ఉత్తర్వులు జారీ చేశారన్నారు. ఫెసిలిటేషన్ సెంటర్‌లో పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేయడానికి వీలుగా ఎన్నికల విధుల్లో ఉన్న ఉద్యోగుల అభ్యర్థన మేరకు సంబంధిత అధికారులు ఒకరోజు ప్రత్యేక క్యాజువల్ సెలవును మంజూరు చేయాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారని జేసీ చెప్పారు.

నేడు నీట్ పరీక్ష



ఏలూరులో పరీక్షా కేంద్రం

ఏలూరు (ఆర్ఆర్‌పేట): దేశంలోని వైద్య విద్యా కళాశాలల్లో ప్రవేశాల నిమిత్తం నిర్వహించే నీట్ (నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రన్స్ టెస్ట్) ఆదివారం ఏలూరులో జరుగనుంది. మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5.20 గంటల వరకూ పరీక్ష నిర్వహించనున్నారు. ఏలూరులో మూడు కేంద్రాలు ఏర్పాటుచేశారు. పరీక్షలకు సిటీ కో–ఆర్డినేటర్‌గా వైఎస్ఎస్ చంద్రశేఖర్ వ్యవహరించనున్నారు. ఏలూరు సీఆర్ఆర్ అటానమస్ కళాశాలలో 504 మంది విద్యార్థులను కేటాయించగా అబ్జర్వర్‌గా ఎం.కృష్ణ, సీఆర్ఆర్ పాలిటెక్నిక్ కళాశాలకు 504 మందిని కేటాయించగా అబ్జర్వర్‌గా జి.ప్రభు, సత్రంపాడు ఆదిత్య డిగ్రీ కళాశాలకు 253 మందిని కేటాయించగా అబ్జర్వర్‌గా ఓ.శ్రీహరి వ్యవహరించనున్నారు. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకూ మాత్రమే విద్యార్థులను కేంద్రాల్లోకి అనుమతిస్తారు. విద్యార్థులు అడ్మిట్ కార్డు, పాస్‌పోర్టు ఫొటో, ఐడీ కార్డు వెంట తీసుకురావాలి. పారదర్శకంగా ఉంటే మంచి నీటి బాటిళ్లు మాత్రమే తీసుకురావాలి. ఫార్మల్ దుస్తులు ధరించాలి. ఎలక్ట్రానిక్ వస్తువులు, వాచ్‌లు, మొబైల్ ఫోన్లను అనుమతి లేదు.

1.70 లక్షల టన్నుల ధాన్యం కొనుగోలు

ఏలూరు(మెట్రో): ఏలూరు జిల్లాలో 13,006 మంది రైతుల నుంచి రూ.337.07 కోట్ల విలువైన 1,70,198 టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్లు జాయింట్ కలెక్టర్ బి.లావణ్యవేణి తెలిపారు. జిల్లాలోని 107 రైతు భరోసా కేంద్రాల పరిధిలో 24,461 మంది రైతులు 1,88,056 టన్నుల ధాన్యాన్ని నమోదు చేసుకున్నారన్నారు.

గుండెల నిండా జగన్





జననేతను గుండెల నిండా నింపుకున్న అభిమానులు పలు రూపాల్లో అభిమానాన్ని చాటుతున్నారు. పాలకొల్లు మండలం బల్లిపాడుకు చెందిన వడ్రంగి మేస్త్రి, దివ్యాంగుడు పెదగాడి నాగ భూషణం శాస్త్రి చెక్కతో తయారు చేసిన ఫ్యాన్‌ని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గుడాల గోపికి బహూకరించారు. అలాగే లంకలకోడేరుకి చెందిన వైఎస్సార్ సీపీ అభిమాని పీతల స్వామి తన మోటార్ సైకిల్‌కి ఫ్యాన్ గుర్తును ఇనుప చట్రాలతో తయారు చేయించి ప్రచారం చేస్తున్నారు. వీరిని గోపి ప్రత్యేకంగా అభినందించారు.

– పాలకొల్లు అర్బన్

18 నుంచి చిన వెంకన్న బ్రహ్మోత్సవాలు



ద్వారకాతిరుమల: ద్వారకాతిరుమల చిన వెంకన్న ఆలయంలో వైశాఖ మాస దివ్య బ్రహ్మోత్సవాలు ఈనెల 18 నుంచి ప్రారంభం కానున్నాయి. ఉత్సవాలను ఈనెల 25 వరకు నిర్వహించనున్నట్టు ఆలయ ఈఓ వేండ్ర త్రినాథరావు శనివారం తెలిపారు. ఆయా రోజుల్లో ఉదయం, సాయంత్రం గ్రామోత్సవాలు నిర్వహిస్తామన్నారు. ఆలయ ముఖ మండపంలో స్వామివారు రోజుకో ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనమిస్తారన్నారు. ఉత్సవాల నేపథ్యంలో ఈనెల 18 నుంచి 25 వరకు ఆలయంలో నిత్యార్జిత కల్యాణాలు, ఆర్జిత సేవలను రద్దు చేస్తామన్నారు.

ఉత్సవాలు ఇలా..

- 18న ఉదయం శ్రీవారు, అమ్మవార్లకు పెండ్లి ముస్తాబుతో ఉత్సవాలు ప్రారంభం. రాత్రి 7 గంటలకు గజవాహనంపై గ్రామోత్సవం.
- 19న రాత్రి 7 గంటల నుంచి అంకురార్పణ, రుత్విగ్వరణ, ధ్వజారోహణ. రాత్రి 9 గంటల నుంచి హంస వాహనంపై గ్రామోత్సవం.
- 20న ఉదయం 7 గంటల నుంచి సూర్యప్రభ వాహనంపై, రాత్రి 7 గంటల నుంచి చంద్రప్రభ వాహనంపై గ్రామోత్సవం.
- 21న ఉదయం 7 గంటల నుంచి హనుమద్వాహనంపై గ్రామోత్సవం. రాత్రి 7 గంటల నుంచి ఎదుర్కోలు ఉత్సవం. రాత్రి 8.30 గంటల నుంచి వెండి శేషవాహనంపై గ్రామోత్సవం.
- 22న రాత్రి 8 గంటల నుంచి స్వామివారి తిరుకల్యాణ మహోత్సవం. అనంతరం వెండి గరుడ వాహనంపై గ్రామోత్సవం. ఉదయం 7 గంటల నుంచి సింహ వాహనంపై గ్రామోత్సవం.
- 23న రాత్రి 7.30 గంటల నుంచి రథోత్సవం.
- 24న ఉదయం చక్రవారి–అవభృథోత్సవం, మధ్యాహ్నం వేద సభ, రాత్రి 7 గంటల నుంచి పూర్ణాహుతి, మౌనబలి, ధ్వజావరోహణ, రాత్రి 8 గంటలకు అశ్వవాహనంపై గ్రామోత్సవం.
- 25న ఉదయం 9 గంటల నుంచి చూర్ణోత్సవం, వసంతోత్సవం. రాత్రి 7 గంటల నుంచి ద్వాదశ కోవెల ప్రదక్షిణలు, శ్రీపుష్పయాగం–పవళింపు సేవతో బ్రహ్మోత్సవాలు ముగుస్తాయి.

రెండో రోజూ ప్రశాంతంగా హోమ్ ఓటింగ్

మొత్తంగా 1,118 మంది వినియోగం



ఓటింగ్ సరళిని పరిశీలిస్తున్న కలెక్టర్, ఆర్డీఓ

భీమవరం (ప్రకాశం చౌక్): జిల్లాలో రెండో రోజు శనివారం హోమ్ ఓటింగ్ ప్రక్రియ ప్రశాంతంగా సాగిందని, 579 మంది వృద్ధులు, దివ్యాంగులు ఓటు హక్కును వినియోగించుకున్నారని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సుమిత్‌కుమార్ తెలిపారు. భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు 85 ఏళ్ల పైబడిన వృద్ధులు, 40 శాతం పైబడి వికలాంగత్వం ఉన్న దివ్యాంగులకు వారి ఇంటి వద్దనే ఓటింగ్ సౌకర్యం కల్పించామన్నారు. జిల్లాలో 85 ఏళ్ల పైబడి ఓటర్లు 558 మంది, దివ్యాంగులు 560 మంది ఓటింగ్‌కు అర్హత సాధించారన్నారు. మొత్తంగా 1,118 మంది హోమ్ ఓటింగ్‌ను వినియోగించుకున్నారన్నారు. తొలిరోజు శుక్రవారం 85 ఏళ్లు పైబడిన వారు 192 మంది, దివ్యాంగులు 233 మంది మొత్తంగా 425 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారని చెప్పారు. శనివారం రెండో రోజు 85 ఏళ్లు పైబడిన వారు 307 మంది, దివ్యాంగులు 272 మంది మొత్తంగా 579 ఓటు హక్కును వినియోగించుకున్నారన్నారు. జిల్లాలో మొత్తంగా హోమ్ ఓటింగ్‌లో 1,004 మంది ఓటుహక్కు వినియోగించుకున్నారని చెప్పారు. నరసాపురం మండలం రుస్తుంబాద గ్రామంలో హోమ్ ఓటింగ్ సరళిని ఆర్డీఓ అచ్యుత అంబరీష్‌తో కలిసి కలెక్టర్ పరిశీలించారు.

పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకోండి

ఉండి: జిల్లాలో ఈనెల 6,7 తేదీల్లో నిర్వహించే పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేసే అవకాశాన్ని అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని ఉండి నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, జిల్లా జాయింట్ కలెక్టర్ సీవీ ప్రవీణ్ ఆదిత్య శనివారం ప్రకటనలో కోరారు. నియోజకవర్గ పరిధిలో సార్వత్రిక ఎన్నికల విధుల్లో పాల్గొనే వారు పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌ను భీమవరం ఎస్ఆర్‌కేఆర్ ఇంజనీరింగ్ కళాశాలలోని ఫెసిలిటేషన్ కేంద్రంలో వినియోగించుకోవాలన్నారు. నియోజకవర్గంలో ఓట్లు కలిగి ఉండి, జిల్లా పరిధిలో పనిచేస్తున్న 1,359 మంది, నియోజకవర్గంలో పనిచేస్తూ ఇతర జిల్లాల్లో ఓటు హక్కు కలిగిన 238 మంది ఉన్నారన్నారు. అనివార్య కారణాల వల్ల ఆయా రోజుల్లో ఓటు వేయలేని వారు ఉండి తహసీల్దార్ కార్యాలయంలో ఈ నెల 8,9,10 తేదీల్లో నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి వద్ద నేరుగా పోస్టల్ బ్యాలెట్ ఓటు వేసే అవకాశం కల్పించారన్నారు.

రేపటి నుంచి పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్

కలెక్టర్ సుమిత్‌కుమార్



భీమవరం(ప్రకాశంచౌక్): సార్వత్రిక ఎన్నికల విధులు, అత్యవసర సర్వీసుల్లో పాల్గొనే వారు పోస్టల్ బ్యాలెట్ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సుమిత్‌కుమార్ శనివారం ప్రకటనలో తెలిపారు. జిల్లాలో 6, 7 తేదీల్లో ఓటును వినియోగించుకోవాలని, జిల్లాలోని అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రాల్లో పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్లను ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. ఆయా రోజుల్లో ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోస్టల్ బ్యాలెట్ ఓటును వినియోగించుకోవచ్చన్నారు.

ఫెసిలిటేషన్ సెంటర్లు

- ఆచంట: ఎంవీఆర్ బాలికల హైస్కూల్.
- పాలకొల్లు: ఎంఎంకేఎస్ మున్సిపల్ హైస్కూల్.
- నరసాపురం: వైఎన్ కాలేజ్ ఆడిటోరియం పక్కన..
- భీమవరం: ఎస్ఆర్‌కేఆర్ ఇంజనీరింగ్ కాలేజ్.
- ఉండి: ఎస్ఆర్‌కేఆర్ ఇంజనీరింగ్ కాలేజ్, ఎస్ బ్లాక్, గ్రౌండ్ ఫ్లోర్, హాల్ నం.1.
- తణుకు: శ్రీమతి జాస్తి మహాలక్ష్మి బాలికల హైస్కూల్.
- తాడేపల్లిగూడెం: డా.కోడే వెంకట్రావు మున్సిపల్ హైస్కూల్.

జిల్లాలో 15,477 మంది..

జిల్లాలో బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకొనేందుకు 15,477 మంది దరఖాస్తు చేసుకున్నారని కలెక్టర్ తెలిపారు. వీరిలో పోలింగ్ సిబ్బంది 9,015, మైక్రో అబ్జర్వర్లు 317, పోలింగ్ విధులతో సంబంధం ఉన్న ఇతర అధికారులు 1,310, అంగన్‌వాడీ వర్కర్లు 910, ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్ వలంటీర్లు 415, అత్యవసర సర్వీసుల్లో విధులు నిర్వర్తించేవారు 1,534, ఇతర జిల్లాలో ఓటు కలిగి పశ్చిమ గోదావరి జిల్లాలో పనిచేస్తున్న ఉద్యోగులు 1,976 మంది ఉన్నారన్నారు. ఓటరు సమాచార నిమిత్తం ప్రతి నియోజకవర్గంలో హెల్ప్‌డెస్క్ ఏర్పాటు చేశామన్నారు.

రిటర్నింగ్ అధికారులు

పోస్టల్ బ్యాలెట్ ఓటర్ల సమన్వయం కోసం ప్రతి నియోజకవర్గంలో రిటర్నింగ్ అధికారులను నియమించామని కలెక్టర్ తెలిపారు. నియోజకవర్గాల వారీగా రిటర్నింగ్ అధికారుల సెల్ నంబర్లలో ఆచంట–91531 12266, పాలకొల్లు–81860 38738, నరసాపురం– 94910 41423, భీమవరం–63020 23578, ఉండి–98886 39678 తణుకు–98499 05817, తాడేపల్లిగూడెం– 62812 33255 సంప్రదించవచ్చని పేర్కొన్నారు.

అవ్వాతాతలకు తప్పని పాట్లు

- నాలుగో రోజూ బ్యాంకుల వద్ద పండుటాకుల పడిగాపులు
- పింఛను కోసం రోజుల తరబడి ప్రదక్షిణలు
- మండుటెండలో వ్యయప్రయాసలతో అవస్థలు
- చంద్రబాబు తీరుపై మండిపడుతున్న వృద్ధులు




మొగల్తూరులో యూనియన్ బ్యాంకు వద్ద నిరీక్షిస్తున్న లబ్ధిదారులు , పింఛనుదారులతో రద్దీగా ఉన్న నరసాపురం యూనియన్ బ్యాంక్

నరసాపురం రూరల్: జిల్లాలో పింఛన్ల పంపిణీలో నాలుగో రోజు శనివారం కూడా లబ్ధిదారులకు అవస్థలు తప్పలేదు. మండుటెండలో వ్యయప్రయాసలకు గురై బ్యాంకులకు చేరుకుని గంటల తరబడి నిరీక్షిస్తూ అనేక పాట్లు పడ్డారు. బ్యాంకుల వద్ద వృద్ధులకు ప్రత్యేక సౌకర్యాలు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడ్డారు. చంద్రబాబు తీరుతో తమకు ఈ కష్టాలు వచ్చాయని వాపోతున్నారు. గతంలో గ్రామ పంచాయతీలు, గ్రామ కూడళ్ల వద్ద సామాజిక భద్రత పింఛన్ల పంపిణీ జరిగేది. ప్రతి నెలా పింఛను సొమ్ము ఆపసోపాలు పడుడూ పంపిణీ జరిగే ప్రాంతాలకు చేరుకుని గంటల తరబడి నిరీక్షించి నగదు తీసుకునే వారు. ఈ పరిస్థితిని గమనించిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అవ్వాతాతలకు, అక్కా చెల్లెమ్మలకు ఈ దుస్థితి రాకూడదనే ఉద్దేశంలో అధికారంలోకి వచ్చాక వలంటీర్ల ద్వారా లబ్ధిదారుల ఇళ్ల వద్దకు వెళ్లి ఫించన్ల పంపిణీ చేయించారు. ఐదేళ్ల వరకూ పింఛన్ల పంపిణీ సవ్యంగా సాగింది. అయితే వలంటీర్ల వ్యవస్థ ద్వారా తమ పార్టీ మనుగడకే ముప్పు వాటిల్లే పరిస్థితి ఏర్పడిందని భావించిన చంద్రబాబు ఎన్నికల కమిషన్‌కు వలంటీర్ల ద్వారా పింఛన్ల పంపిణీ వద్దంటూ చంద్రబాబు, ఆయన అనుచరులు లేఖలు రాశారు. దీంతో వలంటీర్ల ద్వారా పింఛన్ల పంపిణీ నిలిచిపోయింది. లబ్ధిదారుల్లో దివ్యాంగులు, మంచానికే పరిమితమైన వారికి, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు, నడవలేని స్థితిలో ఉన్నవారికి ఇంటి దగ్గరకే పింఛన్లు అందించారు. మిగిలిన వారికి సొమ్ములను బ్యాంకుల్లో జమ చేయడంతో మండుటెండల్లో బ్యాంకుల చుట్టూ తిరుగుతూ పడరాని పాట్లు పడుతున్నారు. ఆధార్ అప్‌డేట్ కాలేదని, కేవైసీ చేయించలేదని చెబుతుండటంతో రోజుల తరబడి పింఛను సొమ్ము కోసం తిరుగుతూ గొల్లుమంటున్నారు.

చంద్రబాబుకు గుణపాఠం చెబుతారు



లిఖితపూడి గ్రామం నుంచి నరసాపురంలో ఉన్న యూనియన్ బ్యాంకుకు వచ్చా. పింఛను సొమ్ము తీసుకునేందుకు ఎన్నో ప్రయాసలు పడుతూ ఇక్కడకు రాక తప్పలేదు. వృద్ధాప్యం, అనారోగ్యంతో ఇబ్బందులు పడుతున్న నాలాంటి వాళ్లకు పింఛన్లు అందించడంలో కుట్రలు చేయడం చంద్రబాబుకు సబబు కాదు. ఎన్నికల్లో ప్రజలే టీడీపీకి తగిన గుణపాఠం చెబుతారు.

– పిల్లి సూర్యారావు, లిఖితపూడి

చంద్రబాబు వస్తే మళ్లీ ఇబ్బందులే



చంద్రబాబు నాయుడు చేసిన పనివల్ల ఎండలో బ్యాంకులకు వెళ్లి పింఛను తెచ్చుకోవాల్సి పరిస్థితి ఏర్పడింది. గత చంద్రబాబు ప్రభుత్వంలో గంటల కొద్దీ క్యూలైన్లో నిలబడి పింఛను డబ్బులు తీసుకోవాల్సి వచ్చేది. ఎన్నికల్లో చంద్రబాబు వస్తే మళ్లీ ఇదే పరిస్థితి. లిఖితపూడి నుంచి బస్సులో నరసాపురం వచ్చి, అక్కడ నుంచి ఆటో కట్టించుకుని రావాల్సి వచ్చింది.

– చొప్పల చంద్రకాంతమ్మ, లిఖితపూడి.

చంద్రబాబుకు మా ఉసురు తగులుతుంది



లక్ష్మణేశ్వరం నుంచి నరసాపురంలో బ్యాంకుకు మూడు రోజులుగా పింఛను డబ్బులు కోసం తిరుగుతున్నా. ఎక్కువ మంది ఉండటంతో గంటల తరబడి వేచి ఉండాల్సిన పరిస్థితి. అసలే ఎండలు ఎక్కువగా ఉన్నాయి. వలంటీర్ల ద్వారా పంపిణీ చేసి ఉంటే ఈ కష్టాలు తప్పేవి. చంద్రబాబు కుట్రలు చేసి మమ్మల్ని ఇబ్బందులు పెట్టడం దుర్మార్గం. మా ఉసురు తగులుతుంది.

– చోడదాసి బొంతమ్మ, జోనానగర్, లక్ష్మణేశ్వరం

పొద్దుటి నుంచి బ్యాంకులోనే ఉన్నా



లక్ష్మణేశ్వరం నుంచి పింఛను కోసం నరసాపురంలో బ్యాంకుకు వచ్చా. పొద్దుటి నుంచి బ్యాంకులోనే ఉండాల్సి వచ్చింది. అసలే ఎండ దానికి తోడు ఉక్కపోత ఎక్కువగా ఉంది. జనం ఎక్కువగా రావడంతో ఎవరూ పట్టించుకోవడం లేదు. ఇంకా చాలా సమయం పట్టేట్టు ఉంది. మాలాంటి వృద్ధులపై చంద్రబాబుకు అంత కక్ష ఎందుకో అర్థం కావడం లేదు.

– మేడిది నర్సింహారావు, లక్ష్మణేశ్వరం

క్లుప్తంగా

పింఛను కోసం వెళ్లి అనంతలోకాలకు..



దీనకుమారి (ఫైల్)

పెదపాడు: పింఛను సొమ్ము కోసం బ్యాంకుకు వెళ్లిన ఓ వృద్ధురాలు ప్రాణాలు కోల్పోయిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. శుక్రవారం జరిగిన ఈ ఘటనకు సంబంధించి వివరాలిలా ఉన్నాయి. పెదపాడు గ్రామ శివారు పాతపెదపాడు గ్రామానికి చెందిన దోమతోటి దీనకుమారి (72) పింఛను సొమ్ము కోసం పాతపెదపాడు నుంచి పెదపాడులోని ఇండియన్ బ్యాంకుకు వెళ్లింది. ఇంటి నుంచి మూడు కిలోమీటర్ల దూరం నడిచి బ్యాంకుకు వెళ్లిన ఆమె.. బ్యాంకుకు వెళ్లిన కొద్దిసేపటికి అక్కడే కుప్పకూలింది. దీంతో సమాచారం అందుకున్న బంధువులు వెంటనే ఆమెను ఏలూరులోని ప్రభుత్వాసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం విజయవాడకు తరలిస్తుండగా మార్గంలోనే ప్రాణాలు కోల్పోయింది. ఈ వివరాలను ఆమె కుమారుడు థామస్ శనివారం వెల్లడించారు. వలంటీర్ల సేవలు అందుబాటులో ఉంటే ఈ పరిస్థితి వచ్చేది కాదనే అభిప్రాయాన్ని స్థానికులు వ్యక్తం చేస్తున్నారు.

పండుటాకులపై పగబట్టిన చంద్రబాబు



తణుకులో మాట్లాడుతున్న మంగరాజు

తణుకు అర్బన్: వలంటీర్ వ్యవస్థ ద్వారా అవ్వాతాతలకు ఇంటి గుమ్మంలోకే అందుతున్న పింఛను పంపిణీని పచ్చకూటమి నేత చంద్రబాబు అడ్డుకుని వారి ఉసురు తీశాడని మాలమహానాడు జాతీయ అధ్యక్షుడు చీకటి మిల్లి మంగరాజు విమర్శించారు. తణుకులో శనివారం ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఆయన విలేకరులతో మాట్లాడారు. పండుటాకులపై పగబట్టినట్లుగా చంద్రబాబు తన అనుయాయుడు నిమ్మగడ్డ రమేష్‌తో ఎన్నికల అధికారికి వేసిన పిటిషన్ కారణంగానే అవ్వాతాతలకు ఈ దుస్థితి దాపురించిందన్నారు. చంద్రబాబుకు ఓటేస్తే పింఛను విధానం, పరిపాలన ఎలా ఉంటుందో మచ్చుకు చూపాడని, ప్రజలంతా గమనించాలని కోరారు. నాయకులు సుద్దుల పాండు, సామంతుల అప్పారావు, ఎస్వీ జాకబ్‌బాబు, సునీల్‌బాబు పాల్గొన్నారు.

కూటమి పార్టీలకు ప్రజలే బుద్ధి చెబుతారు



ఆచంటలో విలేకరులతో మాట్లాడుతున్న గెరా హనోక్

పెనుగొండ: దళితులు, క్రైస్తవులు, మైనారిటీలను కించపరిచి, వారి మనోభావాలు దెబ్బతీసిన కూటమి పార్టీలకు రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వారంతా తగిన బుద్ధి చెబుతారని అసోసియేషన్ ఆఫ్ ఇంటిగ్రేటెడ్ క్రిస్టియన్ కౌన్సిల్ (ఏఐసీసీ) జాతీయ అధ్యక్షులు, వైఎస్సార్ సీపీ ఎలక్షన్ కో–ఆర్డినేటర్ గెరా హనోక్ హెచ్చరించారు. ఆచంటలో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మత మార్పిడిలు చేసుకోవచ్చు, పౌరులు తమకు నచ్చిన మతంలోకి వెళ్లవచ్చని రాజ్యాంగంలోని 25, 28వ అధికరణాలు పేర్కొంటున్నాయని హనోక్ గుర్తు చేశారు. అందుకు భిన్నంగా కూటమి నేతలు క్రైస్తవుల మనోభావాలను కించపరిచేలా మాట్లాడటం తగదన్నారు. దళిత క్రైస్తవులంటే ఎందుకంత చులకన భావమన్నారు. గత ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా అమలు చేసిన ఘనత సీఎం జగన్‌దేనన్నారు. వలంటీర్ వ్యవస్థను తప్పుబట్టిన చంద్రబాబు ఇప్పుడు అధికారంలోకి వస్తే వలంటీర్లను కొనసాగిస్తామంటూ చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. చంద్రబాబు ప్రకటించిన మేనిఫెస్టో అమలు ఎలా సాధ్యమో కూటమి నేతలే సమాధానం చెప్పాలన్నారు. దళితులు, క్రైస్తవులు, మైనారిటీలను కించపరిచే పార్టీలకు రానున్న ఎన్నికల్లో బుద్ధి చెబుతామని ప్రకటించారు. సమావేశంలో ఏఐసీసీ రాష్ట్ర ట్రెజరర్ బి.ఆశీర్వాదం, ఏఐసీసీ పశ్చిమగోదావరి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కే డేవిడ్‌రాజ్ , జిల్లా జనరల్ సెక్రెటరీ ఎన్.క్రీస్తు దాసు, స్టేట్ అడ్వైజర్ బ్రదర్ జె.రాబిన్ పాల్గొన్నారు.

‘వరి’వడిగా పట్టుబడులు

- జిల్లాలో ముమ్మరంగా మాసూళ్లు
- 263 ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు
- 2.35 లక్షల టన్నుల ధాన్యం కొనుగోలు
- రైతుల ఖాతాల్లో రూ.289.67 కోట్ల జమ



భీమవరం ప్రాంతంలో పట్టుబడులు చేస్తున్న దృశ్యం

భీమవరం: ప్రభుత్వ ప్రోత్సాహం, అధికారుల ప్రత్యేక శ్రద్ధతో ఆశాజనకంగా ఉన్న దాళ్వా పంట పట్టుబడులు ఉత్సాహంగా సాగుతున్నాయి. ప్రభుత్వం వేగంగా ధాన్యం కొనుగోలు చేయడంతో పాటు గడువులోపు రైతుల ఖాతాల్లోకి సొమ్ములు జమచేస్తోంది. జిల్లాలో ఇప్పటివరకు రైతుల నుంచి సుమారు రూ.513 కోట్ల విలువైన ధాన్యాన్ని సేకరించగా రూ.289 కోట్లు చెల్లించారు. జిల్లాలో ప్రస్తుత దాళ్వా సీజన్‌లో సుమారు 2.20 లక్షల ఎకరాల్లో వరి పండించగా దాదాపు 9.45 లక్షల టన్నుల దిగుబడి వస్తుందని అంచనా. జిల్లాలోని 263 ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా 7.50 లక్షల టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. గత సార్వా సీజన్ పంట మాసూళ్ల సమయంలో అకాల వర్షాల వల్ల మాసూళ్లు ఆలస్యమయ్యాయి. ఈ ప్రభావం దాళ్వా నాట్లపై పడటంతో సాగు నీటి ఎద్దడి ఏర్పడుతుందని రైతులు ఆందోళన వ్యక్తం చేయగా వ్యవసాయ, నీటిపారుదల శాఖాధికారులు సమన్వయంతో పనిచేసి శివారు భూములకు సైతం పూర్తిస్థాయిలో నీరందించారు. గతంలో ఎన్నడూలేని విధంగా ఏప్రిల్ నెలాఖరు వరకు సాగు నీటిని అందించడం విశేషం. సంవృద్ధిగా నీటి సరఫరా, వాతావరణం అనుకూలించడంతో పైరు ఏపుగా పెరిగి పంట ఆశాజనం ఉంది. సగటున ఎకరాకు 55 బస్తాల వరకు దిగుబడి వస్తోంది.

నూక సమస్య ఇబ్బంది లేకుండా.. గత దాళ్వా సీజన్‌లో అధిక ఉష్ణోగ్రత ధాన్యం ఎక్కువ ఎండటం వల్ల బియ్యంలో నూక శాతం పెరిగిపోవడంతో రైతులను ఇబ్బంది బడ్డారు. అధికారులు ముందుగానే రైతులకు అవగాహన కల్పించడంతో ధాన్యం ఎక్కువగా ఎండబెట్టకుండా జాగ్రత్తలు తీసుకోవడంతో నూక సమస్య తలెత్త లేదు.

రూ.289.96 కోట్ల చెల్లింపు : ప్రస్తుత దాళ్వా సీజన్‌లో ఇప్పటివరకు 26,826 మంది రైతుల నుంచి సుమారు 2,35,110 టన్నుల ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసింది. సుమారు రూ.513.67 కోట్లు చెల్లించాల్సి ఉండగా.. ఇప్పటివరకు సుమారు 15 వేల మంది రైతులకు రూ.289.96 కోట్లు చెల్లించారు. పట్టుబడి పట్టిన వారంలోనే ధాన్యం సొమ్ములు బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తుండటంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

వైఎస్సార్ సీపీలో చేరికలు



శ్రీరంగనాథరాజు సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరిన సిద్ధాంతం జనసేన వార్డు మెంబర్ ఊటాల భారతి

పెనుగొండ: సిద్ధాంతంలో 10వ వార్డు పంచాయతీ సభ్యురాలు, జనసేన నాయకురాలు ఊటాల భారతి ఆచంట ఎమ్మెల్యే అభ్యర్థి చెరుకువాడ శ్రీరంగనాథరాజు సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరారు. శనివారం సిద్ధాంతంలో జరిగిన ఎన్నికల శంఖారావం పాదయాత్రలో పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఎంపీపీ పూతినీడి వెంకటేశ్వరరావు, జడ్పీటీసీ పోడూరి గోవర్ధన రామయ్య, ఎంపీటీసీ సభ్యులు చిన్నం ఏడుకొండలు, గుత్తుల సత్యవతి రాముడు, గ్రామ అధ్యక్షుడు జుత్తిగ దామోదర్, ఎస్సీ సెల్ మండల కన్వీనర్ పలివెల శ్రీను పాల్గొన్నారు.

కొయ్యలగూడెంలో వైనాట్ షోరూం ప్రారంభం



కొయ్యలగూడెం షోరూంలో లక్కీడ్రా విజేతకు బహుమతి అందిస్తున్న దృశ్యం

కొయ్యలగూడెం: వినియోగదారుల విశ్వాసానికి శాశ్వత చిరునామాగా వైనాట్ దుకాణ సముదాయాలు నిలుస్తున్నాయని సంస్థల అధినేత జుజ్జువరపు రాయుడు అన్నారు. కొవ్వూరు రోడ్‌లోని విశ్వేశ్వరరావు షాపింగ్ కాంప్లెక్స్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన వైనాట్ షాపింగ్ మాల్ 33వ బ్రాంచ్ ప్రారంభానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా వైనాట్ ఎలక్ట్రానిక్స్ హోమ్ అప్లయిన్సెస్ షోరూమ్‌ను ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్ విజయవాడ బ్రాంచ్ మేనేజర్ పి.కిషోర్‌బాబు ప్రారంభించారు. కొనుగోలు చేసిన వినియోగదారులకు నిర్వహించిన లక్కీడ్రాలో గెలుపొందిన జి.రత్నకుమారికి రూ.12 వేల విలువైన వాషింగ్ మెషీన్‌ను బహుమతిగా అందజేశారు. తమ షోరూమ్‌లలో నాణ్యమైన పరికరాలను అందిస్తుండటం వల్ల ప్రజలలో వైనాట్ షాపింగ్ దుకాణాలపై నమ్మకం ఏర్పడిందన్నారు.

కట్నం వేధింపులపై కేసు నమోదు

భీమవరం: అదనపు కట్నం కోసం భర్త, అత్తమామలు వేధిస్తున్నారంటూ ఓ వివాహిత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు టూటౌన్ హెచ్‌సీ ఎస్.శ్రీరాములు శనివారం చెప్పారు. ఆయన తెలిపిన వివరాలిలా ఉన్నాయి. భీమవరం టుటౌన్ పరిధిలోని బలుసుమూడికి చెందిన ఉద్దరాజు రోహిణికి పదేళ్ల క్రితం రామకృష్ణంరాజుతో వివాహమైంది. వీరికి ఇద్దరు సంతానం. కొన్నేళ్లు సజావుగా కాపురం సాగిన అనంతరం ఇటీవల అదనపు కట్నం తీసుకురావాలంటూ భర్త రామకృష్ణంరాజు, అత్తమామలు వేధిస్తుండడంతో పోలీసులను ఆశ్రయించింది. ఆమె ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు హెచ్‌సీ తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో తాపీ కూలీ మృతి

కైకలూరు: కూలి పనులు ముగించుకుని సైకిల్‌పై వస్తుండగా, గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో ఓ వ్యక్తి మృతి చెందాడు. కైకలూరు టౌన్ పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం వైఎస్సార్ నగర్‌కు చెందిన ఆగోళ్ల శ్రీనివాసరావు (60) తాపీ కూలీగా పనిచేస్తున్నాడు. వైఎస్సార్ జగనన్న గ్రీన్ విలేజ్‌లో పని ముగించుకుని శుక్రవారం సాయంత్రం సైకిల్‌పై వెళుతుండగా, గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే అతనిని కైకలూరు ప్రభుత్వాసుపత్రికి తరలించగా, అక్కడ చికిత్స పొందుతూ శనివారం మృతి చెందాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు టౌన్ పోలీసులు తెలిపారు.

క్లుప్తంగా

మంచి జరిగితేనే ఓటెయ్యండి

తాడేపల్లిగూడెం రూరల్: కుటుంబంలో మంచి జరిగితేనే ఓటెయ్యమని సీఎం జగన్‌మోహన్‌రెడ్డి కోరుతున్నారని, ఆయన ఆకాంక్షను నెరవేర్చాలని వైఎస్సార్ సీపీ నాయకుడు కొట్టు విశాల్ అన్నారు. శనివారం మండలంలోని మారంపల్లి, నవాబుపాలెం నడివీధి వద్ద తన తండ్రి కొట్టు సత్యనారాయణను గెలిపించాలని కోరుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మారంపల్లి ఉప సర్పంచ్ సరిపల్లి కృష్ణంరాజు, వైఎస్సార్‌సీపీ నాయకులు చిటకన ప్రసాద్, కల్లేపల్లి లక్ష్మీపతిరాజు పాల్గొన్నారు.

హోం ఓటింగ్ విధానం ప్రారంభం

తణుకు: ఇంటి వద్దనే ఉంటూ కదల్లేని స్థితిలో ఉన్న వృద్ధులు, దివ్యాంగులకు ఇంటి నుంచే ఓటు హక్కు వినియోగించుకునేలా ఎన్నికల సంఘం కల్పించిన హోం ఓటింగ్ విధానం శనివారం నుంచి ప్రారంభించారు. ఈ మేరకు ఏర్పాట్లు చేసినట్లు నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి బీవీ రమణ తెలిపారు. మొత్తం నియోజకవర్గంలో 181 మంది హోం ఓటర్లు దరఖాస్తు చేసుకున్నట్లు చెప్పారు. వీరి నుంచి ఓట్లు సేకరించేందుకు మొత్తం 8 బృందాలను ఏర్పాటు చేసినట్లు వివరించారు.

ఆర్టీసీలో ప్రయాణం సురక్షితం

తాడేపల్లిగూడెం (టీటీసీ): ఏపీఎస్ ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం ఎంతో సురక్షితమని, ప్రయాణీకులు ఆర్టీసీ బస్సులను సద్వినియోగం చేసుకోవాలని డిపో మేనేజర్ యేలూరి సత్యనారాయణ మూర్తి తెలిపారు. ఆర్టీసీ లక్కీ డిప్‌లో భాగంగా ఏపీఎస్ ఆర్టీసీలో ప్రయాణించే ప్రయాణీకులకు ప్రోత్సాహక బహుమతులు శనివారం ఆర్టీసీ కాంప్లెక్స్‌లో అందజేశారు.

అధికారులు సమస్యల పట్ల స్పందించాలి

పెంటపాడు: అధికారులు గ్రామాల్లో ప్రజా సమస్యల పట్ల చిత్తశుద్ధితో స్పందించాలని ఎంపీపీ దాసరి హైమావతి కోరారు. పెంటపాడు మండల సర్వసభ్య సమావేశం శనివారం ఎంపీపీ అధ్యక్షతన నిర్వహించారు. ఎంపీపీ మాట్లాడుతూ గ్రామాలలో వేసవి దృష్ట్యా తాగు నీరు పట్ల శ్రద్ధ వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ ఎంపీపీలు కొణతాల వెంకట్రావు, ముప్పిడి సరోజని, సర్పంచ్‌లు, కార్యదర్శులు పాల్గొన్నారు.


తణుకు పట్టణంలోని రాష్ట్రపతి రోడ్డు

- అభివృద్ధిలో దూసుకుపోతున్న తణుకు
- 1952 నుంచి 15 పర్యాయాలు ఎన్నికలు
- వ్యవసాయం ప్రధాన జీవనాధారం
- 2009 నుంచి మారిన ముఖచిత్రం
- గత నాలుగేళ్లలో సంక్షేమం, అభివృద్ధి రూ. 3,300 కోట్లు



తణుకు పట్టణంలోని స్వాగత ముఖద్వారం

తణుకు ప్రగతి తళుకు

తణుకు నియోజకవర్గం దేశవ్యాప్తంగా గుర్తింపు పొందింది. ప్రత్యక్షంగా, పరోక్షంగా వేలాది కుటుంబాలకు జీవనాధారమైన పారిశ్రామిక రంగంతో పాటు మిగతా అన్ని రంగాలను అభివృద్ధి చేసింది. అంతటి ప్రాముఖ్యత ఏర్పడిన తణుకులో ప్రస్తుతం మంత్రి కారుమూరి నాగేశ్వరరావు రాజకీయ ప్రస్థానంతో మరింతగా వెలిగిపోతుంది. అందరికీ అందుబాటులో ఉండే వ్యక్తిగా అందరివాడిగా పేరొందిన కారుమూరి తన సొంత నిధులతో కారుమూరి సేవ సమితి ద్వారా చేపట్టిన సేవా కార్యక్రమాలు ప్రజలకు చేరాయి. ఇవన్నీ తణుకు అసెంబ్లీ బరిలో ఉన్న వైఎస్సార్ సీపీ అభ్యర్థి కారుమూరి నాగేశ్వరరావు విజయానికి దోహదపడనున్నాయి.

తణుకు:

తణుకు నియోజకవర్గం**లోని తణుకు మున్సిపాలిటీ**తో పాటు తణుకు, ఇ**రగవరం, అత్తిలి మండ**లాలు ఉన్నాయి. స్వాతం**త్ర్యోద్యమ కాలం నుం**చి తణుకు రాజకీయ కా**ర్యకలాపాలకు కేంద్రం**గా ఉంది. అన్ని రాజకీయ **భావాలకు నెలవుగా** ఉన్న తణుకు నియోజక**వర్గం ప్రజలకు చైతన్యం** ఎక్కువ. ఎన్నికల భీకర **సంగ్రామానికి తణుకు** అసెంబ్లీ నియోజకవర్గం **పెట్టిందిపేరు. నియోజ**కవర్గంలోని రెండు **బలమైన ముళ్లపూడి,** చిట్టూరి వర్గాలకు తమ ఆధిక్యతను చాటుకునేందుకు ఆఖరి నిమిషం వరకు పోరాటం సాగిస్తూనే ఉండేవి. ఇక్కడ పార్టీల ప్రాబల్యం కంటే వర్గాల ప్రాబల్యమే ఎక్కువగా ఉండేది. ముళ్లపూడి, చిట్టూరి వర్గాల్లో ముళ్లపూడి వర్గం తెలుగుదేశం పార్టీలోను, చిట్టూరి వర్గం కాంగ్రెస్ పార్టీలోనూ ఉండేవి. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావానికి ముందుకు ముళ్లపూడి వర్గం కాంగ్రెస్ పార్టీలో ఉండేది. చిట్టూరి వర్గం మొదట్నుంచి కాంగ్రెస్ పార్టీలో ఉన్నప్పటికీ 1955 ఎన్నికల్లో కమ్యూనిస్టు పార్టీకు, 1983 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకు మద్దతు పలికింది. అయితే 2009 ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ తరఫున ఎమ్మెల్యేగా పోటీ చేసిన కారుమూరి వెంకటనాగేశ్వరరావు గెలుపుతో నియోజకవర్గంలో ఒక్కసారిగా మార్పులు చోటు చేసుకున్నాయి. 2019లో జరిగిన ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి అరిమిల్లి రాధాకృష్ణపై ఓట్ల మెజారిటీతో వైఎస్సార్ సీపీ అభ్యర్థి కారుమూరి వెంకట నాగేశ్వరరావు విజయం సాధించారు. ప్రస్తుత సార్వత్రిక ఎన్నికల్లో ప్రధాన పార్టీల నుంచి కారుమూరి వెంకట నాగేశ్వరరావు(వైఎస్సార్ సీపీ), అరిమిల్లి రాధాకృష్ణ(టీడీపీ) పోటీ చేస్తున్నారు. ప్రచారంలో వైఎస్సార్ సీపీ అభ్యర్థి కారుమూరి వెంకట నాగేశ్వరరావు ముందంజలో ఉన్నారు. ఐదేళ్లలో ప్రజలకు ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధిని ప్రజలకు వివరిస్తూ మద్దతు కోరుతున్నారు. ఆయనకే విజయావకాశాలు ఎక్కువగా ఉన్నాయి.

తణుకు నియోజకవర్గంలో గత నాలుగేళ్లలో వివిధ సంక్షేమ పథకాల ద్వారా 3,72,444 మంది లబ్ధిదారులకు చెల్లించిన మొత్తం: రూ.2,061.18 కోట్లు	
నాన్ డీబీటీ : తణుకు నియోజకవర్గంలో గత నాలుగేళ్లలో నాన్ డీబీటీ ద్వారా 1,01,305 మందికి ఖర్చు చేసిన మొత్తం సొమ్ము : రూ. 215.05 కోట్లు	**వివిధ అభివృద్ధి పనులు :** తణుకు నియోజకవర్గంలో గత నాలుగేళ్లలో జరిగిన 19,145 వివిధ అభివృద్ధి పనులకు వెచ్చించిన మొత్తం : రూ. 845.19 కోట్లు

భౌగోళిక స్వరూపం...
పుణ్యగోస్తని నది ప్రవహించే ప్రాంతంగా తణుకు ప్రసిద్ధి చెందింది. నియోజకవర్గ కూడలిగా ఉన్న తణుకు ప్రాంతంలోనే మహాభారతాన్ని ఆంధ్రీకరించిన ఆదికవి నన్నయ్య యజ్ఞం చేసినట్లుగా చరిత్ర చెబుతోంది. దీన్ని బట్టి తణుకు ప్రాంతానికి వెయ్యేళ్ల కంటే ఎక్కువ చరిత్ర ఉన్నట్లు స్పష్టమవుతోంది. వ్యవసాయం, పారిశ్రామికంగా, విద్య, వైద్య రంగాల్లో తణుకు ఎంతో అభివృద్ధి చెందింది.

వ్యవసాయం... వ్యవసాయాధార ప్రాంతమైన తణుకులో ఎక్కువగా వరి సాగు చేస్తుంటారు. తణుకుతోపాటు ఇరగవరం, అత్తిలి మండలాల్లో మొత్తం 45 వేల ఎకరాల్లో వరి సాగు చేస్తున్నారు. రాష్ట్రంలో ఆంధ్రాసుగర్స్ పేరు ప్రసిద్ధి గాంచింది. దీంతో ఈ ప్రాంతంలో చెరకు సాగు విరివిగా జరిగేది. ప్రస్తుతం ఆంధ్రాసుగర్స్‌లో ఉత్పత్తి నిలిచిపోవడంతో చెరకు సాగు విస్తీర్ణం గణనీయంగా పడిపోయింది.

పారిశ్రామిక ప్రగతి...
పారిశ్రామికీకరణ ఇక్కడి నాగరికతను పూర్తిగా మార్చివేసింది. 1947లో ముళ్లపూడి హరిశ్చంద్ర ప్రసాద్ సారథ్యంలో ఆంధ్రాసుగర్స్ ఏర్పాటుతో పారిశ్రామికీకరణకు బీజం పడింది. దీంతో పాటు టెక్స్‌టైల్స్, రైసుమిల్లులు ఏర్పాటుతో ఉపాధి అవకాశాలు పెరిగాయి. భారతీయ అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) చేస్తున్న రాకెట్ ప్రయోగాలకు కావాల్సిన ద్రవరూప ఇంధనాన్ని రూపొందించడంలో ఆంధ్రాసుగర్స్ ఘన విజయం సాధించింది. ఇటీవల ప్రతిష్టాత్మకంగా ప్రయోగించిన చంద్రయాన్-3 ప్రాజెక్టుకు సైతం ఇక్కడి నుంచే ఇంధనం ఎగుమతి చేయడం గర్వకారణం.

ఓటర్ల వివరాలు

జనాభా	పురుషులు	మహిళలు
2,57,314	1,09,132	1,48,176
ఓటర్లు 2,34,575	థర్డ్ జెండర్ 06	



ప్రజాపాలనలో సంక్షేమ ఫలాలు

(జూన్ 2019 నుండి మార్చి 2024 వరకు)

పథకం పేరు	లబ్ధిదారుల సంఖ్య	మొత్తం
జగనన్న అమ్మఒడి	25743	రూ. 172.74 కోట్లు
డ్వాక్రా వైఎస్సార్ సున్నా వడ్డీ	5786	రూ. 40.22 కోట్లు
ఎస్‌హెచ్‌జీ బ్యాంక్ లింకేజీ, శ్రీనిధి	5940	రూ. 160.2 కోట్లు
వైఎస్సార్ పెన్షన్ కానుక	37052	రూ. 707.42 కోట్లు
వైఎస్సార్ చేయూత	22010	రూ. 77.57 కోట్లు
వైఎస్సార్ ఆసరా	4142	రూ. 165.79 కోట్లు
వైఎస్సార్ బీమా	866	రూ. 13.4 కోట్లు
వైఎస్సార్ కళ్యాణమస్తు	226	రూ. 1.45 కోట్లు
వైఎస్సార్ రైతు భరోసా	40242	రూ. 116.08 కోట్లు
రైతులకు వైఎస్సార్ సున్నా వడ్డీ పంట ఋణాలు	10242	రూ. 3.07 కోట్లు
వైఎస్సార్ ఉచిత పంటల బీమా	16351	రూ. 47.43 కోట్లు
రైతులకు ఇన్ పుట్ సబ్సిడీ	13221	రూ. 16.95 కోట్లు
ఫార్మ్ మెకానిజం	365	రూ. 3.27 కోట్లు
జగనన్న వసతి దీవెన	6168	రూ. 26.61 కోట్లు
జగనన్న విద్యా దీవెన	6132	రూ. 69.58 కోట్లు
జగనన్న విదేశీ దీవెన	3	రూ. 0.48 కోట్లు
మత్స్య కార భరోసా	12	రూ. 0.01 కోట్లు
వైఎస్సార్ కాపు నేస్తం	6547	రూ. 33.82 కోట్లు
వైఎస్సార్ నేతన్న నేస్తం	169	రూ. 1.45 కోట్లు
జగనన్న చేదోడు (రజకులు, టైలర్స్, నాయీ బ్రాహ్మణులు)	6140	రూ. 6.01 కోట్లు
వైఎస్సార్ లా నేస్తం	13	రూ. 0.0078 కోట్లు
వైఎస్సార్ వాహన మిత్ర	3114	రూ. 4.48 కోట్లు
వైఎస్సార్ ఆరోగ్య ఆసరా	2495	రూ. 7.41 కోట్లు
అర్చకులకు, ఇమామ్స్, పాస్టర్స్, మౌంజియమ్స్‌కు ఆర్థిక సహాయం	322	రూ. 0.2 కోట్లు
అగ్రిగోల్డ్ రీ ఫండ్స్	2019	రూ. 13.43 కోట్లు
కరోనా సమయంలో తెల్ల రేషన్ కార్డు వారికి రూ.1000 ఆర్థిక సహాయం	87840	రూ. 8.78 కోట్లు
వైఎస్సార్ ఆరోగ్య శ్రీ పథకం	13405	రూ. 5.88 కోట్లు
సీఎంఆర్ఎఫ్ అండ్ ఎల్‌వోసీ	581	రూ. 0.26 కోట్లు
జగనన్న తోడు	16573	రూ. 21.17 కోట్లు
ఈబీసీ నేస్తం	5567	రూ. 8.36 కోట్లు
వైఎస్సార్ జల కళ	27	రూ. 0.45 కోట్లు
విద్యార్థులకు జగనన్న విద్యా కానుక	19164	రూ. 13.68 కోట్లు
జగనన్న ట్యాబ్‌ల పంపిణీ	2262	రూ. 1.91 కోట్లు
వైఎస్సార్ జగనన్న కాలనీలు	17084	రూ. 307.51 కోట్లు
మిచాంగ్ తుపాను ఇన్‌పుట్ సబ్సిడీ	5555	రూ. 4.1 కోట్లు

సంక్షేమంతో పేదల జీవితాల్లో వెలుగులు

- సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లు
- బ్రహ్మారథం పట్టిన ప్రజలు

తాడేపల్లిగూడెం అర్బన్ :జగన్ సంక్షేమ పథకాలతోనే పేదల జీవితాల్లో వెలుగులు నిండాయని ఉప ముఖ్యమంత్రి, వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కొట్టు సత్యనారాయణ తెలిపారు. శనివారం 33,5,7 వార్డుల్లో మోటార్ సైకిళ్లతో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి కొట్టు సత్యనారాయణ మాట్లాడుతూ తాడేపల్లిగూడెంలో రూ. 1100 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. ఓటు అడిగే అర్హత చంద్రబాబుకు లేదన్నారు. 2014లో 100పేజీల మేనిఫెస్టోలో 600అబద్ధపు హామీలిచ్చి, ఏ ఒక్కటీ అమలు చేయలేదన్నారు. రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించిందన్నారు. సంక్షేమం, పాలనపరంగా అదరాభిమానాలను చేరుకొందన్నారు. విద్య, వైద్యం, వ్యవసాయం,సంక్షేమం నాలుగు మూల స్తంబాలుగా పరిపాలన పరిపాలన కొత్త పుంతలు తొక్కిందన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి సారథ్యంలో అభివృద్ధి, సంక్షేమం సమపాళ్లలో జరుగుతోందన్నారు. గతంలో ఏ ప్రభుత్వం చేయని పనులను వైఎస్సార్ సీపీ ప్రభుత్వం చేపట్టిందన్నారు. మంత్రి పైడికొండల మాణిక్యాలరావు తాడేపల్లిగూడెంను జాతీయ స్థాయిలో అభివృద్ధి చేసేందుకు ఎంతో కష్టపడ్డారన్నారు. పైడికొండల హయాంలో తాడేపల్లిగూడెం అభివృద్ధి చెందకుండా అన్ని విధాలుగా మోకాలొడ్డిన వ్యక్తిని ప్రజలు విశ్వసించడంలేదన్నారు. మళ్లీ తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే ఇంతకు మించి వేలకోట్లతో అభివృద్ధి చేస్తామన్నారు. పవన్ కల్యాణ్ పద్ధతి చూసిన ప్రజలు జనసేన పార్టీపై నమ్మకాలు లేవన్నారు. అమలుకు సాధ్యంకాని మానిఫెస్టోతో కూటమి ఉందన్నారు. కూటమి మ్యానిఫెస్టోపై బిజెపి పార్టీ అసంతృప్తి వ్యక్తం చేసిన విషయం ప్రజల దృష్టికి వచ్చిందన్నారు. ఈనెల 13న ఎన్నికల్లో తనను ఎమ్మెల్యే గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వడ్డిరఘురాం, ముప్పిడి సంపత్‌కుమార్, చెన్నా జనార్దన్, షేక్ నౌషద్, నిమ్మల నాని, వట్టి బుజ్జి, మిద్దే ఆదినారాయణ, బొద్దాని శ్రీనివాస్, గురజాడ బ్రహ్మాజీ, పాలూరి శివ, నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.


పట్టణంలోని పలు వార్డుల్లో ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న కొట్టు సత్యనారాయణ

కిల్లాడిని సొంత మనిషిగా చూసుకుంటా


కిల్లాడికి వైఎస్సార్ సీపీ కండువావేసి పార్టీలోకి ఆహ్వానిస్తున్న డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ

తాడేపల్లిగూడెం: వైఎస్సార్ సీపీలో చేరిన మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కిల్లాడి ప్రసాద్‌ను సొంత మనిషిగా చూసుకుంటానని ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ తెలిపారు. తెలుగుదేశం పార్టీ మాజీ రాష్ట్ర కార్యదర్శి, మాజీ మున్సిపల్ వైస్‌చైర్మన్ కిల్లాడి ప్రసాద్ శనివారం తన అనుచరులు, అనుయాయులతో కలిసి మాజీ ఎమ్మెల్యే ఈలి నాని ఆధ్వర్యంలో డిప్యూటీసీఎం కొట్టు సత్యనారాయణ సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రసాద్‌కు పార్టీలో ప్రముఖమైన స్థానం కల్పిస్తానన్నారు. టీడీపీ పార్టీకి 30 సంవత్సరాలు పనిచేసిన బీసీ నాయకుడిగా ఉన్న తనను చంద్రబాబు మోసం చేశారని కిల్లాడి ప్రసాద్ అన్నారు. కులాలకు అతీతంగా కొట్టు సత్యనారాయణ చేస్తున్న పనులకు ఆకర్షితుడినై వైఎస్సార్ సీపీలో చేరానన్నారు. ఆయనతో పాటు కిల్లాడి శ్రీనివాసు, గోకా సాయి,త్రిమూర్తులు, ఇమ్మంది వెంకటకృష్ణ, ఎం.రాధారావు, అజయ్ , పాల నాగబాబు, టి.రమణ, పంతం శివ, సుగుణ, రమాదేవి, కోలా శ్రీను తదితరులతో పాటు , వెయ్యి మంది కార్యకర్తలు వైఎస్సార్ సీపీలో చేరారు.

వైఎస్సార్ సీపీ ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి

మంత్రి కారుమూరి నాగేశ్వరరావు

ఇరగవరం: ప్రజా సంక్షేమమే వైఎస్సార్ సీపీ ప్రభుత్వ ధ్యేయమని మంత్రి కారుమూరి నాగేశ్వరరావు చెప్పారు. శనివారం ఇరగవరం మండలంలోని కె ఇల్లిందలపర్రు, సూరంపూడి, తూర్పు విప్పర్రు, కె కుముదవల్లి, ఆర్ కండ్రిక, పేకేరు, ఏలేటిపాడు, అయితంపూడి, ఓగిడి, అయినపర్రు, కాకిలేరు, కంతేరు, కొత్తపాడు, ఇగవరం గ్రామాల్లో పెద్ద ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి కారుమూరి మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ హయాంలో అన్ని వర్గాలకు సంక్షేమాన్ని అందజేశామన్నారు. జెడ్పీటీసీ పంపన అంజిబాబు, ఎంపీపీ కొప్పిశెట్టి అలివేలు మంగతాయారు, డీసీఎంఎస్ డైరెక్టర్ పెన్మెత్స సుబ్బరాజు, పార్టీ మండల అధ్యక్షుడు కొప్పిశెట్టి దుర్గా ప్రసాద్, వైఎస్సార్ సీపీ నాయకులు వెలగల సాయిబాబా రెడ్డి, చోడే జోషి, కొత్తపాడు, కె ఇల్లిందలపర్రు, తూర్పు విప్పర్రు సొసైటి అధ్యక్షులు పెన్మెత్స రామభద్ర రాజు, మల్లిరెడ్డి నాగార్జున, సైపు రెడ్డి పెద్దిరాజు, గుడుమెట్ల సత్యనారాయణ రెడ్డి,షేక్ మాబ్, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు నాయకులు తదితరులు పాల్గొన్నారు.


ఇరగవరం ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మంత్రి కారుమూరి నాగేశ్వరరావు

కొమరవరంలో ఎమ్మెల్సీ వంక ప్రచారం

తణుకు టౌన్: సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ తణుకు రూరల్ మండలం కొమరవరం గ్రామంలో ఎమ్మెల్సీ వంక రవీంద్రనాథ్ ఇంటింటా తిరిగి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. తణుకు ఎమ్మెల్యేగా మంత్రి కారుమూరి నాగేశ్వరరావు, నరసాపురం ఎంపీఅభ్యర్థిగా గూడూరి ఉమాబాలను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు నిమ్మకాయల సురేష్ బాబు, పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు గంటా శ్రీను, యూత్ అధ్యక్షుడు సలాది హరికిషోర్, నాయకులు తోట సత్యనారాయణ, రెల్లు సుబ్బారావు, సుంకర పెద్ద శ్రీను, తోట పెద్దిరాజు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


కొమరవరం గ్రామంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్సీ వంక రవీంద్రనాథ్

ఊరూరా ప్రచార హోరు



తాడేపల్లిగూడెం అర్బన్ : డీఎస్ చెరువు సెంటర్‌లో వీవీ ప్యాడ్‌లో ఫ్యాన్ గుర్తు చూపిస్తున్న డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ

ఊరూరా వైఎస్సార్ సీపీ అభ్యర్థుల ప్రచారం జోరుగా సాగుతోంది. నేతలు ఇంటింటికీ వెళ్లి ప్రజలతో మమేకమవుతున్నారు. **గత పాలనకు, జగన్ పాలనకు** తేడా గమనించాలని, ఫ్యాన్ గుర్తుకు **ఓట్లు వేసి మరోసారి ప్రజాప్రభుత్వాన్ని** ఆశీర్వదించాలని కోరుతున్నారు. సంక్షేమ పథకాలు కొనసాగాలన్నా, రాష్ట్ర అభివృద్ధి జరగాలన్న జగనన్నకే పట్టం కట్టాలని ఓట్లు అభ్యర్థిస్తున్నారు. నెరవేర్చని వాగ్దానాలతో, మాయమాటలతో మోసగించే కూటమి అభ్యర్థులను తరిమికొట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

– సాక్షి, నెట్‌వర్క్

ప్రచార పర్వం



నరసాపురం రూరల్ : యర్రంశెట్టివారిపాలెంలో ఓట్లు అభ్యర్థిస్తున్న నరసాపురం అభ్యర్థి ముదునూరి ప్రసాదరాజు



ఇరగవరం : కె ఇల్లిందలపర్రులో ప్రజలకు అభివాదం చేస్తున్న మంత్రి కారుమూరి నాగేశ్వరరావు



పెనుగొండ : సిద్ధాంతంలో ఓట్లు అభ్యర్థిస్తున్న ఆచంట ఎమ్మెల్యే అభ్యర్థి చెరుకువాడ శ్రీరంగనాథరాజు



భీమవరం (ప్రకాశం చౌక్) : భీమవరం 9 వార్డులో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్, ఎంపీ అభ్యర్థి గూడూరి ఉమాబాల



పాలకొల్లు అర్బన్ : శివదేవునిచిక్కాలలో ప్రచారం నిర్వహిస్తున్న పాలకొల్లు ఎమ్మెల్యే అభ్యర్థి గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి)



కాళ్ల : వైఎస్సార్ సీపీ నేతలతో కలసి ప్రచారం చేస్తున్న ఉండి ఎమ్మెల్యే అభ్యర్థి పీవీఎల్ నరసింహరాజు

సాధ్యం కాని హామీలతో మభ్యపెట్టడం తగదు

- రాజకీయ పార్టీలకు సూచించిన ఓపెన్ మైండ్స్ సొసైటీ అధ్యక్షుడు డాక్టర్ ఎన్.రాజశేఖరరెడ్డి
- మార్టేరులో 2024 ఎన్నికలు – ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తు అంశంపై సదస్సు



మేనిఫెస్టోను చూపుతున్న ఎన్.రాజశేఖరరెడ్డి, మేడపాటి వెంకట్, ఎల్లాప్రగడ కార్తీక్ తదితర ప్రముఖులు

పెనుమంత్ర, పోడూరు: భావితరాలకు మంచి భవిష్యత్తు అందించే నాయకులనే ప్రజాప్రతినిధులుగా ఎన్నుకోవాలని ఓపెన్ మైండ్స్ సొసైటీ అధ్యక్షుడు డాక్టర్ ఎన్.రాజశేఖరరెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. మార్టేరు రెడ్డి కళ్యాణమండపంలో శనివారం ఓపెన్ మైండ్స్ సొసైటీ ఆధ్వర్యంలో 2024 ఎన్నికలు – ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తు అనే అంశంపై సెమినార్ నిర్వహించారు. కోఆర్డినేటర్ ఎం.విజయరెడ్డి అధ్యక్షత వహించారు. సెమినార్‌లో ముఖ్యఅతిథిగా హాజరైన డాక్టర్ ఎన్.రాజశేఖరరెడ్డి మాట్లాడుతూ మరికొద్ది రోజుల్లో జరగనున్న అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో అర్హులైన ఓటర్లంతా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ముఖ్యంగా యువత తమ ఓటును సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రస్తుత ఎన్నికల్లో కేవలం అధికారమే లక్ష్యంగా అబద్ధాలతో, సాధ్యంకాని హామీలతో ప్రజలను మభ్యపెట్టి ఎన్నికల్లో విజయం సాధించాలని కొన్ని రాజకీయ పార్టీలు ప్రయత్నిస్తున్నాయన్నారు. కానీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అటువంటి మోసపూరిత హామీలకు దూరంగా ఉండి సాధ్యమయ్యే హామీలనే మేనిఫెస్టోలో పెట్టడం అభినందనీయమని అన్నారు. చెప్పింది చెయ్యడం.. చేయగలిగిందే చెప్పడం సీఎం వైఎస్ జగన్ నైజమన్నారు. సెమినార్‌లో రైతు నాయకుడు సత్తి వెంకటరెడ్డి మాట్లాడుతూ కొన్ని రాజకీయ పార్టీలు ఎన్నికల్లో లబ్ధి పొందాలనే దురుద్దేశంతో ల్యాండ్ టైట్లింగ్ చట్టంపై తీవ్రస్థాయిలో బురదజల్లుతున్నాయని, దీంతో రైతులంతా గందరగోళానికి, అయోమయానికి గురవుతున్నారన్నారు. వాస్తవానికి ల్యాండ్ టైట్లింగ్ చట్టంతో రైతులకు, ప్రజలకు ప్రయోజనమే తప్ప ఎటువంటి ముప్పు లేదన్నారు. ల్యాండ్ టైట్లింగ్ చట్టంపై వాస్తవాలను మేధావులు, నిపుణులు రైతులకు, ప్రజలకు వివరించాల్సిన అవసరం చాలా ఉందన్నారు. సోషల్ ఆర్గనైజింగ్ కమిటీ సభ్యుడు సత్తి సుబ్బారెడ్డి మాట్లాడుతూ జగన్‌మోహన్‌రెడ్డి నిజాయితీ పాలనను రాష్ట్ర ప్రజలు మరోసారి నిలుపుకోగలిగితే రాబోవు పదేళ్లలో విదేశీయులు సైతం ఉద్యోగాలు చేసేందుకు, ఉపాధికోసం మన రాష్ట్రానికి వలస వచ్చే స్థాయిలో అభివృద్ధి జరుగుతుందన్నారు. సెమినార్‌లో వాసవి కళాశాల విద్యార్థిని వైష్ణవి మాట్లాడుతూ పేదరికంతో అనేకమంది తమ పిల్లలను చదివించేందుకు వెనుకాడేవారనీ, కానీ సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న అమ్మఒడి, విద్యాదీవెన వంటి పథకాలతో తల్లిదండ్రులు తమ పిల్లలను ఎంతో శ్రద్ధగా చదివిస్తున్నారన్నారు. సెమినార్‌లో నవరత్నాలు అమలు విభాగం ఎగ్జిక్యూటివ్ వైస్‌చైర్మన్ ఎ.నారాయణమూర్తి, రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్‌పర్సన్ మేడపాటి షర్మిలారెడ్డి, ఏపీ ఎన్ఆర్‌టీ ఎఫైర్స్ అండ్ సర్వీస్ ప్రభుత్వ సలహాదారు మేడపాటి వెంకట్, ఏపీఎస్ఆర్‌టీసీ రిటైర్డ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎ.కోటేశ్వరరావు, ఎన్ఆర్ఐ ఎల్లాప్రగడ కార్తీక్, ఐటీ విభాగం కార్యదర్శి కొవ్వూరి నాని తదితరులు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యోగా అసోషియేషన్ అధ్యక్షుడు చెరుకువాడ నరేష్‌వర్మ, ఎంపీపీ కర్రి వెంకటనారాయణరెడ్డి(వాసు), జెడ్పీటీసీ కర్రి గౌరీ సుభాషిణి, సర్పంచ్ మట్టా కుమారి రాము, ఎంపీటీసీలు కర్రి అనురాధ, గుడిమెట్ల లక్ష్మణరెడ్డి, పెనుగొండ లక్ష్మి, సంఘ సేవకుడు వర్మ, కళాశాల విద్యార్థులు రైతులు పాల్గొన్నారు.

మాదిగలను మోసం చేసిన టీడీపీ

పెనుగొండ: 2014 పాదయాత్రలో పెద్ద మాదిగను అని చెప్పుకున్న చంద్రబాబు అధికారంలోకి వచ్చిన తరువాత మాదిగలను మోసం చేశారని వైఎస్సార్ సీపీ యూత్ కన్వీనరు కొడమంచిలి రాజు అన్నారు. ఆచంట మండలం కొడమంచిలిలో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ వర్గీకరణ విషయాన్ని గాలికొదిలేసి, అరెస్టులు చేయించిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందన్నారు. మంద కృష్ణ మాదిగను ఏపీలో అడుగు పెట్టనివ్వకుండా అరెస్ట్ చేసి తెలంగాణలో వదలివేశారన్నారు. నియోజకవర్గ వైఎస్సార్ సీపీ నాయకుడు చదలవాడ ఆనంద్ మాట్లాడుతూ నవరత్నాలు వంటి సంక్షేమ పథకాలతో దళిత, బడుగు, బలహీన వర్గాలను ఆదుకొన్న ఏకైక సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాత్రమేనన్నారు.

ప్రజల్లోంచి పుట్టిన నినాదం మా నమ్మకం నువ్వే జగన్

మంత్రి కారుమూరి, ఎంపీ అభ్యర్థిని గూడూరి ఉమాబాల



అత్తిలి మండలం వరిఘేడులో ప్రచారం నిర్వహిస్తున్న మంత్రి కారుమూరి, ఎంపీ అభ్యర్థిని గూడూరి ఉమాబాల

అత్తిలి: జగనన్న చెప్పాడంటే చేస్తాడంతే అనే నమ్మకం ప్రజల్లో ఉందని, అందుకే మా నమ్మకం నువ్వే జగన్ అనే నినాదం ప్రజల్లో నుంచి పుట్టుకొచ్చిందని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు అన్నారు. శనివారం సాయంత్రం అత్తిలి మండలం వరిఘేడు, ఎర్రసీలిగుంట, గుమ్మంపాడు, బల్లిపాడు, తిరుపతిపురం, ఉరదాళ్లపాలెం గ్రామాల్లో ఆయన నరసాపురం ఎంపీ అభ్యర్థిని గూడూరి ఉమాబాలతో కలిసి ప్రచారం నిర్వహించారు. మోటారు సైకిళ్లు, కార్లతో రోడ్‌షో నిర్వహించారు. ప్రతి గ్రామంలో వారికి ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ఈసందర్భంగా మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు మాట్లాడుతూ జగనన్న పాలనలో కుల, మత, పార్టీలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలకు మేలు జరిగిందని అన్నారు. ప్రజలకు మరింత మేలు జరగాలంటే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని మరోసారి ఆశీర్వదించాలన్నారు. సంక్షేమ ఫలాలు పారదర్శకంగా అందాలన్నా, వలంటీర్ వ్యవస్థ ద్వారా ఒకటో తేదీన ఇంటి గుమ్మంలోకి పింఛన్ రావాలన్నా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ సీఎంగా గెలిపించుకోవాలన్నారు. గతంలో 600 హామీలు ఇచ్చి ఎగ్గొట్టిన చంద్రబాబును నమ్మవద్దని విజ్ఞప్తి చేశారు. ఎన్నికల మేనిఫెస్టోను పవిత్ర గ్రంథాలైన భగవద్గీత, బైబిల్, ఖురాన్‌గా భావించి 99 శాతం హామీలను నెరవేర్చిన ఏకైక పార్టీ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. విద్య, వైద్యం, వ్యవసాయ రంగాలతో పాటు మహిళా సాధికారితకు జగనన్న ప్రభుత్వం పెద్దపీట వేసిందన్నారు. రాష్ట్ర ప్రజల జీవన ప్రమాణాలు పెంపొందించే విధంగా సీఎం వైఎస్ జగన్ ఎన్నికల మేనిఫెస్టోను రూపొందించారని పేర్కొన్నారు. జగనన్నను ధైర్యంగా ఎదుర్కొనలేక అబద్ధపు హామీలతో కూటమి అభ్యర్థులు ప్రజల ముందుకు వస్తున్నారని, వారి కుయుక్తులు, కుట్రలను ప్రజలు తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. వలంటీర్ల ద్వారా పేదలకు ఎంతోమేలు జరుగుతుంటే చంద్రబాబు అనుచరుడుతో ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసి, వారు పింఛన్ పంపిణీ చేయకుండా ఉత్తర్వులు తీసుకువచ్చారని దుయ్యబట్టారు.

వైఎస్సార్ సీపీ గాలి బలంగా వీస్తోంది

నర్సాపురం పార్లమెంట్ ఎంపీ అభ్యర్థిని గూడూరి ఉమాబాల మాట్లాడుతూ నిరంతరం పేదలకు అండగా నిలుస్తూ ఎన్నో సంక్షేమ పథకాలు అందించిన వైఎస్సార్ సీపీకి త్వరలో జరిగే ఎన్నికలలో మరోసారి పట్టం కట్టాలన్నారు. ప్రతి కుటుంబానికి జగనన్న సంక్షేమ పథకాలు చేదోడు, వాదోడుగా ఉన్నాయన్నారు. రాష్ట్రంలో వైఎస్సార్‌సీపీ గాలి వీస్తోందని, రాబోయే ఎన్నికలలో జగనన్న చెప్పినట్లుగా 175కు 175 సీట్లు గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. కూటమిపార్టీలకు పేదల సంక్షేమం పట్టదని విమర్శించారు. గత ప్రభుత్వాలు బీసీలను ఓటు బ్యాంకుగా వాడుకున్నాయే తప్ప రాజకీయంగా ఎక్కడా ప్రాధాన్యత కల్పించలేదన్నారు. బీసీ సామాజిక వర్గాన్ని గుర్తించిన ఏకైక సీఎం వైఎస్ జగన్ అని అన్నారు. మీ రెండు ఓట్లను ఫ్యాన్ గుర్తుపై వేసి తణుకు ఎమ్మెల్యేగా కారుమూరి వెంకట నాగేశ్వరరావును, ఎంపీగా తనను గెలిపించాలని కోరారు. అత్తిలి ఏఎంసీ చైర్మన్ బుద్ధరాతి భరణీ ప్రసాద్, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు పైబోయిన సత్యనారాయణ, జెడ్పీటీసీ అడ్డాల జానకి, సర్పంచులు వేగేశ్న ధనసత్యనారాయణరాజు, కసిరెడ్డి బాలాజీ, శింగంశెట్టి శ్రీనివాస్, ఎంపీటీసీ అనిశెట్టి త్రిమూర్తులు, అద్దంకి శ్రీను పాల్గొన్నారు.